# వాస్తవం

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

డెయిలీ. కామ్


శుక్రవారం 20.03.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి


జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం
Red 914/2015
జర్నలిస్టుల సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్టుల హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం|| 9618616110


# నేడే బడ్జెట్

## రూ.3.29లక్షల కోట్ల అంచనాలతో పద్దు



సీఎం రేవంత్‌రెడ్డి చేతిలో ఉన్న విద్యాశాఖకు ఈసారి బడ్జెట్‌లో ఎన్ని నిధులు కేటాయిస్తారో? అన్న దానిపై సర్వత్రా చర్చ జరుగుతున్నది. వాస్తవంగా విజన్-2034, విజన్-2047 డాక్యుమెంట్‌పైనే ముఖ్యమంత్రి ఫోకస్ చేసినట్టు అధికార వర్గాల్లో చర్చ జరుగుతున్నది.

నిరుడు రూ.3.04 లక్షల కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టిన ప్రభుత్వం.. ఈసారి మరో రూ.24 వేల కోట్లను అధికంగానే కలిపి ప్రవేశపెట్టనున్నదన్న చర్చ జరుగుతున్నది. దీంతో ఈసారి బడ్జెట్ రూ.3.29 లక్షల కోట్ల వరకు ఉండొచ్చని భావిస్తున్నారు.

### విజన్-2034 పేరిట బడ్జెట్‌కు రూపకల్పన
### నేడు ఉదయం క్యాబినెట్ భేటీలో ఆమోదం
### శాసనసభలో భట్టి.. మండలిలో దుద్దిళ్ల పద్దు

**హైదరాబాద్, మార్చి 19 :** తెలంగాణ రాష్ట్ర 2026-27 ఆర్థిక బడ్జెట్‌ను నేడు అసెంబ్లీలో ప్రవేశపెట్టడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సన్నాహాలు పూర్తిచేసింది. మొత్తం రూ.3.29 లక్షల కోట్లతో పద్దును ప్రవేశపెట్టే అవకాశం ఉన్నట్టు ఆర్థికశాఖ అధికారుల్లో చర్చ జరుగుతున్నది. ఈ బడ్జెట్‌పై శుక్రవారం ఉదయం 9.30 గంటలకు అసెంబ్లీ కమిటీ హాలులో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన తెలంగాణ మంత్రివర్గ సమావేశం జరుగనున్నది. ఈ భేటీలోనే ఈ బడ్జెట్‌కు మంత్రివర్గం ఆమోదం తెలుపనున్నది. ఆ తర్వాత మధ్యాహ్నం 12 గంటలకు అసెంబ్లీలో డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క శాసనసభలో బడ్జెట్‌ను ప్రవేశపెడుతారు. శాసనమండలిలో శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు బడ్జెట్‌ను సభ ముందుకు తీసుకురానున్నారు.

ఈ నూతన సంవత్సరం రైతు నామ సంవత్సరమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రవీంద్రభారతిలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, దేవాదాయ ధర్మాదాయ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది వేడుకలకు సీఎం రేవంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతును రాజును చేయడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని చెప్పారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరతో పాటు బోనస్ అందిస్తున్నామ న్నారు.దేశంలోనే రైతుల విషయంలో అతి తక్కువ రుణభారం ఉన్న రాష్ట్రం తెలంగాణ అని ప్రకటించడం మనకు గర్వకారణమని తెలిపారు.




# రైతును రాజును చేయడమే లక్ష్యం

సీఎం రేవంత్ రెడ్డి

ఈ నూతన సంవత్సరం రైతు నామ సంవత్సరం

రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరతో పాటు బోనస్ అందిస్తున్నాం

ప్రకృతి వైపరీత్యాల పట్ల ప్రభుత్వం ఎప్పుడూ అప్రమత్తంగా ఉంటుంది

**హైదరాబాద్, మార్చి 19:** ఈ నూతన సంవత్సరం రైతు నామ సంవత్సరమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రవీంద్రభారతిలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, దేవాదాయ ధర్మాదాయ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది వేడుకలకు సీఎం రేవంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతును రాజును చేయడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని చెప్పారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరతో పాటు బోనస్ అందిస్తున్నామన్నారు.దేశంలోనే రైతుల విషయంలో అతి తక్కువ రుణభారం ఉన్న రాష్ట్రం తెలంగాణ అని ప్రకటించడం మనకు గర్వకారణమని తెలిపారు. తెలంగాణలో 70 శాతం వ్యవసాయ ఆధారిత కుటుంబాలే అని.. అందుకే రూ.2 లక్షల రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తులను చేశామని సీఎం వెల్లడించారు. రూ.18 వేల కోట్లు రైతుభరోసా కోసం ఖర్చు చేశామని తెలిపారు. ఈ నెల 22న మరోసారి రైతుభరోసా నిధులను విడుదల చేయబోతున్నామని చెప్పారు. ధరణి భూతాన్ని తరిమేసి భూ భారతితో భూసమస్యలను పరిష్కరిస్తున్నామని చెప్పారు. దేశంలోనే తెలంగాణను అగ్రగామిగా నిలబెట్టడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు.ప్రకృతి వైపరీత్యాల పట్ల ప్రభుత్వం ఎప్పుడూ అప్రమత్తంగా ఉంటుందని సీఎం స్పష్టం చేశారు. ప్రకృతి వైపరీత్యాలు రాకుండా ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, అధికారులు హాజరయ్యారు.

### తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం..
## విప్‌ల నియామకం..



**హైదరాబాద్, మార్చి 19 :** తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. శాసనసభ, శాసనమండలి రెండింటిలోనూ సమన్వయం కోసం ప్రభుత్వ విప్‌లను నియమిస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. అసెంబ్లీలో ప్రభుత్వం తరపున గొంతుక వినిపించేందుకు, ఎమ్మెల్యేలను ఏకం చేసేందుకు ముగ్గురు సీనియర్ నాయకులను విప్‌లుగా రేవంత్‌రెడ్డి సర్కార్ నియమించింది. వీరిలో వేముల వీరేశం (నకిరేకల్ ఎమ్మెల్యే), విజయ రమణారావు (పెద్దపల్లి ఎమ్మెల్యే), యెన్నం శ్రీనివాస్ రెడ్డి (మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే) ఉన్నారు. శాసనమండలిలో ప్రభుత్వ పక్షాన సభ్యులను సమన్వయం చేసేందుకు ఇద్దరు ఎమ్మెల్సీలకు ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది. వారిలో అద్దంకి దయాకర్, బల్మూరి వెంకట్ ఉన్నారు. సభలో కీలక బిల్లులు ప్రవేశపెట్టినప్పుడు సభ్యులందరూ హాజరయ్యేలా చూడటం వీరి ప్రధాన విధి.

### ఆహార కల్తీ నియంత్రణపై
## పోలీస్ శాఖ నజర్

**నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఒక కొత్త విభాగం ఏర్పాటు**



**హైదరాబాద్:** ఆహార కల్తీ సమస్యలను అరికట్టేందుకు పోలీస్ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఒక కొత్త విభాగాన్ని ఏర్పాటు చేశారు. ఈ టమ్‌కు హైదరాబాద్ ఫుడ్ అడల్ట్రేషన్ సర్వైవ్‌లెన్స్ టీమ్ అని పేరుపెట్టారు. ఈ ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌లో మొత్తం 28 మంది సభ్యులు ఉన్నారు. ఆహార కల్తీపై నిఘా పెట్టడం, అనుమానాస్పద కార్యకలాపాలను గుర్తించడం, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకోవడం ఈ టీమ్ ప్రధాన బాధ్యతలు. ఫుడ్ సేఫ్టీ అధికారులతో కలిసి సంయుక్తంగా తనిఖీలు నిర్వహిస్తుంది. రెస్టారెంట్లు, హోటళ్లు, ఆహార తయారీ కేంద్రాలను క్షుణ్ణంగా పరిశీలించనున్నారు.

### ఎల్పీజీ కొరత లేకుండా
## చర్యలు తీసుకుంటున్నాం : కేంద్రం



ఎన్ని అవాంతరాలు ఉన్నప్పటికీ ప్రజలకు ఎల్పీజీ కొరత రాకుండా చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. బ్లాక్ మార్కెటింగ్‌ను అరికట్టడానికి అన్ని చర్యలూ తీసుకుంటున్నట్టు పేర్కొంది. బుధవారం దేశవ్యాప్తంగా 6 వేల ప్రాంతాల్లో దాడులు జరిగాయని వెల్లడించింది. అలాగే ప్రజలు ఎల్పీజీకి బదులుగా పీఎన్జీ కనెక్షన్లను తీసుకోవాలని కేంద్రం విజ్ఞప్తి చేసింది .పీఎన్జీ సదుపాయాలను విస్తరించే రాష్ట్రాలకు అదనంగా 10 శాతం కమర్షియల్ ఎల్పీజీ కేటాయిస్తామని కేంద్రం పేర్కొంది. దేశంలో ఆన్‌లైన్ బుకింగ్‌లు 94 శాతం పెరిగాయని, ప్రస్తుతానికి ఎల్పీజీ సిలిండర్ల సరఫరా సాధారణ స్థాయిలోనే ఉందని తెలిపింది. అలాగే దేశంలోని చమురు, గ్యాస్ కంపెనీలకు కేంద్రం ఒక నోటిఫికేషన్ జారీ చేసింది. వాటి వద్ద ఉన్న నిల్వలు, ఉత్పత్తి, వినియోగం, దిగుమతులకు సంబంధించిన సమాచారాన్ని షేర్ చేయాలని ఆదేశించింది .ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న అనిశ్చితి నేపథ్యంలో పెట్రోల్, సహజ వాయువు సరఫరా గొలుసును పర్యవేక్షించేందుకు ఒక కేంద్రీకృత వ్యవస్థను ఏర్పాటు చేసే ఉద్దేశంతోనే ఈ నోటిఫికేషన్‌ను జారీ చేసినట్టు కేంద్రం ప్రకటించింది. చమురు, గ్యాస్ కంపెనీలు ఈ సమాచారాన్ని పెట్రోల్ ప్లానింగ్ అండ్ అనాలిసిస్ సెల్‌కు ఇవ్వాలని సూచించింది.

## యుద్ధ కేంద్రాలుగా గ్యాస్ క్షేత్రాలు

**న్యూఢిల్లీ, మార్చి 19 :** పశ్చిమాసియా ఉద్రిక్తతలతో ఇప్పటికే ప్రపంచ దేశాల్లో ఇంధన సంక్షోభ భయాలు నెలకొన్న వేళ యుద్ధం ప్రమాదకర మలుపు తిరిగింది. గ్యాస్ క్షేత్రాలు యుద్ధ క్షేత్రాలుగా మారడం ఆందోళన కలిగిస్తున్నది. బుధవారం ఇరాన్‌లోని అత్యంత ప్రధానమైన పార్స్ గ్యాస్ క్షేత్రంపై ఇజ్రాయెల్ దాడి చేయడంతో ఇరాన్ ప్రతీకార దాడులకు దిగింది. గల్ఫ్ దేశాల్లోని గ్యాస్ క్షేత్రాలే లక్ష్యంగా గురువారం విరుచుకుపడింది. ఖతార్‌లోని ప్రపంచంలోనే అతిపెద్ద ఎల్‌ఎన్‌జీ ఫెసిలిటీ అయిన రాస్ లఫాన్‌పై క్షిపణుల వర్షం కురిపించింది. ఎర్ర సముద్రంలోని సౌదీ రిఫైనరీపైనా దాడి చేసింది. రెండు కువైటీ చమురు రిఫైనరీలను దగ్ధం చేసింది. తన ప్రధాన సహజ వాయువు క్షేత్రంపై ఇజ్రాయెల్ దాడికి ప్రతీకారంగా ఇరాన్ ఈ దాడులకు తెగబడింది. పశ్చిమాసియాలో యుద్ధం ప్రపంచ ఇంధన సంక్షోభ భయాలను పెంచడంతో బ్రెంట్ ముడి చమురు ధర బ్యారెల్ 114 డాలర్లకు చేరుకుంది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు సమీపంలో ఓ నౌక తగలబడి పోగా ఖతార్‌కు సమీపంలో మరో నౌక ధ్వంసమైంది.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

## సర్పంచ్ చెడె అంబేద్కర్

వాస్తవం : అడ్డగూడూరు

క్రీడలు శారీరక ధృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని కంచనపల్లి సర్పంచ్ చెడె అంబేద్కర్ అన్నారు. గురువారం మండల పరిధిలోని కంచనపల్లి గ్రామంలో ఉగాది సందర్భంగా అభిమన్యు యూత్ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్గొండ జిల్లా గ్రామీణ స్థాయి కబడ్డీ క్రీడోత్సవాలను స్థానిక నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అంబేద్కర్ మాట్లాడుతూ చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని, పట్టుదల ఉంటే ఏదైనా సాధించ వచ్చని, క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ గెలుపు, ఓటములను పట్టించుకోకుండా క్రీడాస్ఫూర్తిని చాటాలని సూచించారు. అభిమన్యు యూత్ అధ్యక్షులు లోడంగి సందీప్ మొదటగా క్రీడల జెండా ఆవిష్కరణ చేసి, అనంతరం సర్పంచ్ చేతుల మీదుగా కబడ్డి క్రీడలను ప్రారంభించారు. సీనియర్ కబడ్డీ టీ షర్ట్స్ దాత సుంకరబోయిన అఖిల్ యాదవ్ 20000, జూనియర్ టీ షర్ట్స్ దాత భాషబోయిన చంద్రయ్య 10000, మొదటి బహుమతి దాత భాషబోయిన శేఖర్ 20 ,000, ద్వితీయ బహుమతి దాత బొబ్బిలి మచ్చగిరి 16,000, తృతీయ బహుమతి దాత అభిమన్యు యూత్ సభ్యులు12 000, చతుర్థి బహుమతి దాత బెల్లి శ్రీకాంత్ ఉపసర్పంచ్ 8000 రూపాయలు, పి ఈ టి దాత హన్మకొండ ఆనంద చారి ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు చెరుకు వెంకన్న, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి చెడె మహేందర్, మాజీ సర్పంచ్ లోడంగి సత్తయ్య, సీనియర్ క్రీడాకారులు జెట్ట గణేష్, పి ఈ టి రాంబాబు, బోదాసు క్రిష్ణ, పంచాయతీ సెక్రటరీ సైదులు,ఆర్గనైజేషన్ అభిమన్యు యూత్ సభ్యులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.



# క్రీడాకారులకి వాలీబాల్ అందించిన బిఆర్ఎస్ నాయకులు



వాస్తవం : వేములవాడ

వేములవాడ అర్బన్ మండలం కొడుముంజ గ్రామంలో నిర్వహిస్తున్న వాలీబాల్ టోర్నమెంట్ కు కొడుముంజ బిఆర్ఎస్ నాయకులు కోమిరె వెంకటసాయి వాలీబాల్ ను అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామీణ యువత చెడుదారిలో పయనించవద్దని సూచించారు. క్రీడల్లో రాణించి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచిపేరు తీసుకురావాలని తెలిపారు. క్రీడాకారులకు తనవంతు పూర్తి సహకారం అందిస్తానని ఆయన వెల్లడించారు.యువత క్రీడా రంగంలో రాణించాలని వారికీ ఎలాంటి సహాయం కావాలన్నా చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో కొడుముంజ గ్రామ సర్పంచ్ కదిరే రాజ్ కుమార్, ఉప సర్పంచ్ వేముల నాగరాజు, గ్రామస్థులు, యువకులు హాజరయ్యారు.

# ఇనుప సువ్వల మూలాధారణతో అగ్నిగుండం ప్రవేశంతో జాతర ముగింపు

## ఆలయ కమిటీ చైర్మన్ జమ్ముల రామారావు

వాస్తవం : రామగుండం రూరల్

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం టీటీఎస్ అంతర్గం గ్రామంలో బర్మా, శ్రీలంక కం ధీ శీకుల కుల దైవం, ఆరాధ్య దైవం అయినటువంటి నూ కాంబిక అమ్మవారి జాతర అంగరంగ వైభవంగా ముగిసింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ జమ్ముల రామారావు మాట్లాడుతూ ప్రతి ఏటా ఎంతో భక్తి శ్రద్ధలతో కొలుచు కు లదైవం ఆరాధ్య దైవమైనటువంటి నూకంబిక అమ్మవారి మా తను అమ్మవారి మండపంలో తొమ్మిది రోజులపాటు భక్తిశ్ర ద్ధలతో నియమ నిబంధనలతో పూజించి పూజించిన అమ్మ వారి ఘటాలు, బోనాలు నెత్తిన పెట్టుకొని స్వాములు ఒళ్ళు నిండా ,నాలుకకు ఇనుప సువ్వలు గుచ్చుకొని గ్రామంలోని వీధుల నుండి డప్పు వాయిద్యాల చప్పుళ్లతో, నృత్యాలతో, అ మ్మవారి శరణు ఘోషతో అమ్మవారి ఆలయం వరకు ర్యాలీగా నడవడం జరిగింది. అనంతరం అమ్మవారి ఆలయంలో ప్ర త్యేక పూజలు నిర్వహించి అమ్మవారి శరణు ఘోష మధ్య మూలధరణ ధరించిన భక్తులు ఒంటికి గుచ్చుకున్న ఘటాలను పెట్టుకొని తన కణ కణ మండే అగ్నిగుండంలో మాల ధారణ ధరించిన స్వాములు వారి చిన్న పిల్లలను సైతం ఎత్తుకొని నడకతో అగ్నిగుండంలో ప్రవేశం చేయడంతో ఈ వేడుకలు ముగించటం జరిగింది. ఈ జాతరకు రాష్ట్ర, జిల్లా ,మండలం, గ్రామం నలుమూలల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అంతర్గాం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బోయ వెంకటస్వామి ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించడం జరిగింది. ఈ అమ్మవారి జాతర సవ్యంగా జరగడానికి రామగుండం శాసనసభ్యులు ఆదేశానుసారం రాజ్ ఠాగూర్ సతీమణి ఎప్పటికప్పుడు సహాయ, సహకారాలు అందించడం జరిగింది. అలాగే ప్రత్యేక పర్యవేక్షణలో గోదావరిఖని ఏసీపీ మడత రమేష్, రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ప్రవీణ్ కుమార్, అంతర్గాం ఎస్సై బోయ వెంకటస్వామి ప్రత్యేకంగా పర్యవేక్షించడం జరిగింది. జాతర వద్దకు వచ్చిన భక్తులకు ఎలాంటి ఆరోగ్య పరిస్థితులు ఎదురైనా అందుబాటులో మేమున్నామంటూ అంతర్గాం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఉదయ్ కిరణ్, సూపర్వైజర్ డాక్టర్ సురేష్, వైద్య బృందం వారు కూడా వారి సేవలను మాకు అందించడం జరిగిందని, ఈ జాతరకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకారాలు అందించినటువంటి వారికి ప్రతి ఒక్కరికి పేరుపేరునా మా ఆలయ కమిటీ పక్షాన, మా గ్రామ పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు ఆలయ కమిటీ చైర్మన్ జమ్ముల రామారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి రాజన్న సేవా సమితి చైర్మన్ మనాలి ఠాగూర్, అంతర్గాం తహశీల్దార్ తూమూ రవీందర్ పటేల్, గ్రామ సర్పంచ్ ఆంగోత్ రవికుమార్ నాయక్, ఉప సర్పంచ్ ఉష, గ్రామ కార్యదర్శి అంకం రవి, గోదావరిఖని ఏసిపి మడత రమేష్, బిజెపి రామగుండం నియోజకవర్గ ఇన్చార్జి కందుల సంధ్యారాణి, మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఉరిమెట్ల రాజలింగం, కాంగ్రెస్ పార్టీ ఓబీసీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పెంద్యాల మహేష్,రెవెన్యూ అధికారి శ్రీమన్, ఆలయ కమిటీ సభ్యులు, పోలీస్ సిబ్బంది, ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, భక్తులు, ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా ఎల్లమ్మ తల్లి బోనాలు



వాస్తవం : చెన్నూర్ ఆర్సి

గచురెల్లి డిస్టిక్ ఐరి తాలూకా దామరంచలో తెలంగాణ మహారాష్ట్ర అని తేడా లేకుండా వందలాది భక్తులు.ఎల్లమ్మ బోనాలు ఘనంగా జరిపారు. ఆ ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో అక్కడ ఉన్న పూజారి కి ఒంట్లో ఉన్నా.ఏ.రోగానికైనా చెట్ల మందులు ఇచ్చి భక్తుల హృదయాల్లో నిలిచిపోయాడు చంద్రపూర్ మహారాష్ట్ర గర్చిరెల్లి, డిస్టిక్ అదిలాబాద్ మంచిర్యాల్ గోదావరిఖని భూపాల్ పల్లి నుండి భక్తులు ఎల్లమ్మ టెంపుల్ కు వందలాదిమంది తరలి వస్తున్న భక్తులకు ఒంట్లో ఉన్న అన్ని రోగాలకు ఆయుర్వేదిక్ మందులు గిఫ్ట్ కూడా మందులు ఇస్తానని హాస్పటల్లో లక్షల రూపాయలు పెట్టకండి అని అంటున్నాడు. డబ్బులు ఆశించకుండా వైద్యం చేస్తున్నాడు. మనమే ఇంత దూరం నుంచి వెళ్ళాము కదా అని 100.200 మనమే బలవంతంగా చేతిలో డబ్బులు పెట్టిన తీసుకోవడం లేదు.గుడిలో ఎల్లమ్మ దగ్గర పెట్టండి అని నా చేతికి డబ్బులు వద్దు అని అంటున్నాడు నాదగ్గర శరీరం మీద ఆహ్వానించి జనానికి మంచి చేయాలని ఎల్లమ్మ చెప్పినట్టు నేను చేస్తున్నాను నా వలన జనాలకు మంచి అయితే చాలా సంతోషమని అంటున్నాడు ఆదివారం, బుధవారం, గురువారం, ఈ మూడు వారాలు దామరంచ ఎల్లమ్మ టెంపుల్ కు రావలసిన వారాలు అదేవిధంగా దామరంచ వెళ్లే దారిలోనే కమలాపూర్ ఎలిఫెంట్ పార్క్ కూడా ఉంది ఎలిఫెంట్లను కూడా మనము చూడవచ్చు.

# నేడు తైబజార్ వేలం

వాస్తవం : ముప్కాల్

ముప్కాల్ గ్రామ పంచాయతి 2026-27 సంవత్సరానికి సంభందించిన తైబజార్ వేలం పాటను శుక్రవారం రోజు ఉదయం పది గంటలకు గ్రామ పంచాయతి కార్యాలయం నందు చేపట్టనున్నట్లు పంచాయతీ సెక్రటరీ మల్లేష్ యాదవ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.కావున ఆసక్తి ఉన్న వారు వేలం పాటలో పాల్గొనాలని కోరారు.

# సిద్దిపేటలో ఉగాది ఉత్సవాలు

### సంక్షేమానికి కాంగ్రెస్ కట్టుబాటు
### మంత్రి వివేక్ వెంకటస్వామి




**వాస్తవం : సిద్దిపేట ప్రతినిధి**

ఉగాది పర్వదినం సందర్భంగా సిద్దిపేటలో నిర్వహించిన ఉత్సవాల్లో రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన మంత్రి, రాష్ట్రంలో ఆర్థిక సవాళ్లు ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలకు పెద్దపీట వేస్తోందని అన్నారు. రైతులు, మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్న బియ్యం పంపిణీ, రైతుల రుణమాఫీ వంటి పథకాల కోసం భారీగా నిధులు కేటాయించినట్లు వివరించారు.రాష్ట్ర అప్పుల విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం తప్పుడు సమాచారం ఇచ్చిందని, వాస్తవానికి అప్పులు భారీగా పెరిగాయని మంత్రి ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే కొంతమేర అప్పులు చెల్లించి ఆర్థిక స్థిరత్వం తీసుకురావడానికి చర్యలు తీసుకుంటోందని తెలిపారు.సిద్దిపేట జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగంగా సాగుతోందని, ఇప్పటికే సుమారు 1,500 ఇళ్లు స్లాబ్ దశకు చేరుకున్నాయని చెప్పారు. అలాగే రైతు భరోసా పథకం కింద నిధులు త్వరలో విడుదల చేసి, వారం రోజుల్లోనే ప్రక్రియ పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు.ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకత్వాన్ని మంత్రి తీవ్రంగా విమర్శించారు. కాళేశ్వరం, మల్లన్నసాగర్ ప్రాజెక్టులు కమిషన్ల కోసమే చేపట్టినవని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కాలంలో నిర్మించిన ఎల్లంపల్లి ప్రాజెక్ట్ వల్ల రైతులకు నీటి అందుబాటు కల్పించామని పేర్కొన్నారు.

# ఇంజనీరింగ్ విద్యార్థిని ఆత్మహత్య

### గిరిజన తండాలో విషాదం





**వాస్తవం :చందుర్తి**

చందుర్తి మండలం దేవుని తండా గ్రామానికి చెందిన ఇంజనీరింగ్ తృతీయ  విద్యార్థిని బానోతు నందిని ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది.అందిన సమాచారం వివరాలు ఇలా ఉన్నాయి....బానోతు నందిని మేడ్చల్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో తృతీయ సంవత్సరం  చదువుతూ, ప్రైవేటు హాస్టల్ లో ఉంటు గురువారం ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది.హాస్టల్ యజమాని  ఫిర్యాదు మేరకు మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. మృత విద్యార్థినికి తండ్రి తేజ, తల్లి కవిత, అక్క, తమ్ముడు ఉన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడటంతో గిరిజన తండాలో విషాదం నెలకొంది. మృతదేహాన్ని స్వ గ్రామానికి తరలించగా గురువారం సాయంత్రం అంత్యక్రియలు నిర్వహించారు.

# ఉగాది పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించిన గ్రామ సర్పంచ్

### ఆంగోత్ రవికుమార్ నాయక్



**వాస్తవం : రామగుండం రూరల్**

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం టి టి ఎస్ అంతర్గాం గ్రామంలో గ్రామ సర్పంచ్ ఆంబోతు రవికుమార్ నాయక్ తొలి పండుగ ఉగాది పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఆంబోతు రవికుమార్ నాయక్ మాట్లాడుతూ కుల మతాలకతీతంగా ప్రతి ఏట మండల కేంద్రంలోని మా గ్రామంలో కులమత విభాజలు విభేదాలు లేకుండా ప్రతి పండుగను కలిసికట్టుగా నడిపించుకోవడం జరుగుతుందని ఈ పండుగ యొక్క ప్రాముఖ్యత ఈ విధంగా ఉంటుందనిఉషఃకాంతులు ఈ జగతిని పరచుకొనంగ మలయమారుతములు మెలమెల్లగ వీచంగక్రోధి మధుమాసమేతెంచె మల్లెలు మదిని మరులు గొలుపభువిని ఏలగ వచ్చింది నవ యుగాదికవి కోకిలలు నూతన కవిత లల్లగ చిగురుజొంపాల మధ్యనుండి గానకోకిలలు శుశ్రావ్యంగా ఆ గీతికల నాలపించగా అరుదెంచె ఉగాది కన్య వేప పూల పండుగ చేయగ జగమంత చైతన్యమై నవ పల్లవములు విరియగసొగసులు పోయే, వయారిమయూరాలు నాట్యములతో నవ ఉగాది ఈ లోకాన వినూత్న కాంతులతో సుఖసంతోషాలు  వెల్లివిరియాలి.షడ్రుచుల సమ్మేళనం ఈ నవయుగాది మీయింట సుఖసంతోషాలు, ఆయుఃరారోగ్యాలు వెల్లివిరియాలని కోరుకుంటూ మీకూ మీ కుటుంబసభ్యులకు శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్టు టిటిఎస్ అంతర్గాం గ్రామ సర్పంచ్ ఆంగోత్ రవికుమార్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆంగోతు రవికుమార్ నాయక్, ఉపసర్పంచ్ ఉష, గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, యువతి, యువకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ఉగాది వేడుకలు



**వాస్తవం : ముస్తాబాద్**

ముస్తాబాద్ మండలం మొర్రాయిపల్లె గ్రామంలో హనుమాన్ ఆలయ ప్రాంగణం లో ఘనంగా శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన హనుమాన్ ఆలయం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమం,పంచాంగ శ్రవణ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి,సర్పంచ్ మెంగని శ్రీనివాస్,ఉపసర్పంచ్ పల్లె ఆనంద్,మాజీ ఉప సర్పంచ్ మెంగని శ్రీనివాస్,పప్పుల భద్రయ్య సందుపట్ల రాజిరెడ్డి,కారోబార్ మెంగని రాజు, రాజు, లక్కడి నారాయణ రెడ్డి,గూడ భూపతి రెడ్డి, యాదవ రెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అన్నంతోపాటు పండ్లు, స్వీటు, వాటర్ బాటిల్స్ పంపిణీ

### 1794వ రోజుగా అన్నదానం
### మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్



**వాస్తవం : వేములవాడ**

మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1794 వ రోజుగా గురువారం వేములవాడ పట్టణంలోనే లక్ష్మీగణపతి కాంప్లెక్స్, రాజన్న, భీమేశ్వర ఆలయాల వద్ద గల పేదలకు అన్నార్తులకు అన్నంతో పాటు పండ్లు, స్వీటు, వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు.అన్న దాతలుగా పుట్టినరోజు సందర్భంగా గాజుల భూమానందం- వైష్ణవి దంపతులు, కుటుంబ సభ్యులు, పెళ్లిరోజు సందర్భంగా బంధం శ్రీనివాస్- భాగ్యలక్ష్మి దంపతులు, శాశ్వత దాతలు  డాక్టర్ జువ్వాడి వెంకటేశ్వర రావు- స్నేహాలత దంపతులు ప్రతాప స్వప్న- సంపత్ దంపతులు, గణాచారి మఠం శైలజ- సాంబశివు దంపతులు, దేవరాజు- ఉమ బాల చందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు ప్రజ్ఞ- శరత్ చంద్ర దంప తులు, శిరీష -సాయిచంద్ర దంపతులు, శర్వాణి- రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయి కృష్ణ ల సహాయ సహకారాలతో అన్నదానం కార్యక్రమం నిర్వహించినట్లు ట్రస్ట్ ప్రతినిధులు వెల్లడించారు.మీయొక్క పుట్టినరోజు, పెళ్ళిరోజు, ఇతరత్రా కార్య క్రమాలకు పేదలకు, అన్నా ర్తులకు ఒక్క పూట భోజనం అందించడానికి సహకారం అందించే దాతలు ట్రస్ట్ సభ్యులను గాని, ఫోన్ నెంబర్  92469 39388 కు సంప్రదించాలని, ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ మధు మహేష్ కోరారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు నాగుల చంద్రశేఖర్, వొడ్యాల వేణు, జూలపెల్లి రాజు, ప్రతాప నటరాజు, నక్క వేణు, సగ్గు రాహుల్, పసుల శ్రీధర్, ముంజ వెంకటేష్, చిరంజీవి, వొద్యాల శివాంష్, తదితరులు  పాల్గొన్నారు.

# డీసీసీ జనరల్ సెక్రటరీగా మగ్గిడి ముత్యం రెడ్డి



**వాస్తవం : ముప్కాల్**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డీసీసీ కార్యవర్గలను గురువారం రోజు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ప్రకటించారు. నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడుతో పాటు ఉపాధ్యక్షులు, జనరల్ సెక్రటరీలు, సెక్రటరీల జాబితాను వెల్లడించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గ పరిధిలోని ముప్కాల్ మండలం రెంజర్ల గ్రామానికి చెందిన ఇద్దరికి చోటు లభించింది. ప్రస్తుతం ముప్కాల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా కొనసాగుతున్న మగ్గిడి ముత్యం రెడ్డికి జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా అవకాశం లభించింది. ఆకుల రమేష్ కు సెక్రటరీగా నియమించారు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు అభినందనలు తెలియజేశారు..

# వేములవాడ కోర్టులో ఘనంగా ఉగాది వేడుకలు

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి



వాస్తవం : వేములవాడ

వేములవాడ కోర్టులో ఉగాది పర్వదినాన్ని న్యాయవాదుల సంఘం అధ్యక్షులు గుడిసె సదానందం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయవాదులు, కోర్టు సిబ్బంది కలిసి ఉగాది శుభాకాంక్షలు పరస్పరం తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సంప్రదాయ పద్ధతిలో ఉగాది పచ్చడి పంపిణీ చేసి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా జడ్జి జ్యోతిర్మయి మాట్లాడుతూ.... ఉగాది పండుగ కొత్త ఆరంభాలకు ప్రతీక అని, ప్రతి ఒక్కరు శ్రేయోభిలాషలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బార్ సోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం, ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణరెడ్డి, ఎజిపి భాను కృష్ణ, సీనియర్ న్యాయవాదులు పొత్తూరు అనిల్ కుమార్, కందుల క్రాంతి కుమార్, పర్లపల్లి అంజయ్య, గోగికారి శ్రీనివాస్, వంగల కర్ణ, సుంకపాక నవీన్,గొంటి శంకర్, కనికరపు శ్రీనివాస్,కనపర్తి రాజశేఖర్, ఎం అనిల్ కుమార్, నాగేంద్రబాబు, బీమా మహేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# అందోల్‌లో ఘనంగా ఉగాది సంబురాలు



వాస్తవం : అందోల్

ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని అందోల్ మండలంలోని గ్రామాలలో ఉగాది సంబరాలు ఘనంగా జరిగాయి. ఆయా గ్రామాల్లోని ప్రజలు ఉదయం నుండి ఆయా దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి నూతన వస్త్రాలు ధరించి పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆయా గ్రామాల సర్పంచులు తన మిత్రులకు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యంగా మండలంలోని నేరడిగుంట గ్రామంలో సంగమేశ్వర ఆలయంలో భక్తులు పోటెత్తారు. భక్తులు బార్లు తీరి సంగమేశ్వరుని దర్శించుకున్నారు. అలాగే జోగిపేట పట్టణంలోని జోగినాథ్ ఆలయం రాజరాజేశ్వర ఆలయం శివాలయం మందిరాలలో భక్తులు బారులు తీరి దర్శనం చేసుకున్నారు. సాయంత్రం వేళలో ఆయా గ్రామాల్లోని ప్రధాన కూడలిల వద్ద గ్రామ పురోహితులచే పంచాంగ శ్రవణం పాటించారు. జోగిపేట లోని జోగినాథ ఆలయంలో పురోహితు లు కృష్ణమూర్తి పంతులుచే పంచాంగ శ్రవణం వినిపించారు. ఈ కార్యక్రమంలో అందోల్ జోగిపేట మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి మాజీ కౌన్సిలర్ సురేందర్ గౌడ్ కౌన్సిలర్ పట్లోళ్ల ప్రవీణ్ కుమార్, మాజీ ఎంపీపీ రామా గౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ డిపి నాగభూషణం పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు ఆకుల మా నయ్య, టిఆర్ఎస్ అధ్యక్షులు చాపల వెంకటేశం, ఆలయ కమిటీ సభ్యులు నరసింహులు, కొత్త శ్రీశైలం, కాంగ్రెస్ నాయకులు గుర్రపు కృష్ణ ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అంబులెన్స్‌లోనే ప్రసవం



వాస్తవం : అడ్డగూడూరు

మండల పరిధిలోని చిర్రగూడూరు గ్రామానికి చెందిన ఆశా వర్కర్ కడియం సుమన కూతురై మనీషాకు రెండవ కాన్పుకు పురిటి నొప్పులు అధికమవ్వడంతో గురువారం ఉదయం 10 8 కు ఫోన్ చేయగా సమాచారాన్ని అందుకున్న 108 గుండాల సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని అంబులెన్స్ లో తీసుకొని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లే మార్గమధ్యలో పురిటి నొప్పులు అధికమవ్వడంతో 108 మెడికల్ టెక్నీషియన్ యాకస్వామి ఆశా వర్కర్ సుమన సమయస్ఫూర్తితో నార్మల్ డెలివరీ చేశారు.పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చిన మనిషా కూతురు క్షేమంగా ఉన్నారని, అనంతరం మెరుగైన చికిత్స కోసం తల్లి బిడ్డను కామినేని ఆసుపత్రిలో చేర్పించామని 108 ఈఎంటి యాకస్వామి పైలెట్ నరేష్ తెలిపారు. 108 సిబ్బందికి మనిషా కుటుంబ సభ్యులు అభినందనలు తెలియజేశారు.


జర్నలిస్ట్ సంక్షేమ సంఘం

Red 914/2015

జర్నలిస్ట్ సంక్షేమమే పరమావధిగా

జర్నలిస్ట్ హక్కుల కోసం....

వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...

సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110


# అట్లేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో బియ్యం బస్తాలు పంపిణీ



వాస్తవం : శేర్లింగంపల్లి

మియాపూర్ ఫ్ సి ఐ కాలనీలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక నాయకుడు అట్లేపల్లి రామప్రభు జి హెచ్ ఎం సి కార్మికులకు బియ్యం బస్తాలను పంపిణీ చేశారు. పండుగ పూట కూడా నగరాన్ని శుభ్రంగా ఉంచుతూ, తమ పండుగకు దూరంగా ఉండి సేవలందిస్తున్న కార్మికుల కృషి వెలకట్టలేనిదని రామప్రభు ఈ సందర్భంగా కొనియాడారు. కార్మికుల ముఖాల్లో చిరునవ్వు నింపడమే లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమం స్థానికంగా అందరి ప్రశంసలు అందుకుంది. కాలనీ వాసులు ఏ ర్ పి టీం సభ్యులు కుటుంబ సభ్యులు మరియు నాయకులు కలిసి కార్మికులకు సాదరంగా ఉగాది శుభాకాంక్షలు తెలుపుతూ పండుగ పూట తమ సంఘీభావాన్ని చాటుకున్నారు.

# కాంగ్రెస్ కమిటీలో కీలక నియామకాలు

## జిల్లా ఉపాధ్యక్షుడిగా రిక్కుల శ్రీనివాస్ రెడ్డి ఎంపిక



వాస్తవం : జైపూర్

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే దిశగా పార్టీ నాయకత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఈ క్రమంలో మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీకి టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, డీసీసీ అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి సంయుక్తంగా కొత్త కమిటీని ప్రకటించారు.ఈ నియామకాలలో భాగంగా జైపూర్ మండలం పెగడపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రిక్కుల శ్రీనివాస్ రెడ్డికి జిల్లా ఉపాధ్యక్ష పదవిని అప్పగించడం విశేషంగా మారింది. గత అనేక సంవత్సరాలుగా పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తూ, గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. అదేవిధంగా జైపూర్ మండలం నుంచి పలువురికి జిల్లా కమి టీలో ప్రాధాన్యత కల్పించారు. జిల్లా కార్యదర్శులుగా గొనె నర్సయ్య, సుంకరి శ్రీనివాస్, కిరాణగౌడ్, జనార్దన్ రెడ్డిలను నియమించారు. కోశాధికారిగా ముక్త శ్రీనివాస్‌కు బాధ్యతలు అప్పగించారు.పార్టీ పట్ల నిబద్ధతతో పని చేస్తున్న నాయకుల కు తగిన గుర్తింపు లభించిందని స్థానిక కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. ఈ నియామకాలతో మండలంలో పార్టీకి మరింత బలం చేకూరుతుందని వారు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా రిక్కుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ ఉన్నత నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్తతో సమన్వయం చేసుకుంటూ పని చేస్తానని చెప్పారు.గ్రామ స్థాయి నుంచి పార్టీని పటిష్టం చేయడం, ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగించడం తన ముఖ్య లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# ప్రజా పాలన...ప్రగతి ప్రణాళికలో భాగంగా మురికి కాలువల శుద్ధీకరణకు శ్రీకారం

### ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

వాస్తవం : వర్ధన్నపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక "ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక"లో భాగంగా వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో మురికి కాలువల శుద్ధీకరణ పనులకు ఘనంగా శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ముఖ్య అతిథిగా హాజరై మినీ జేసీబీ సహాయంతో కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతు వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలకు పరాభవ నామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపడుతున్న పరిశుభ్రత కార్యక్రమాలు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.వర్ధన్నపేట పట్టణాన్ని నిత్యం పరిశుభ్రంగా ఉంచేందుకు అహర్నిశలు కష్టపడుతున్న పారిశుద్ధ కార్మికులను ప్రతి ఒక్కరూ గౌరవించాలని ఆయన పిలుపునిచ్చారు. వారి సేవలను గుర్తించి ప్రోత్సహించడం సమాజ బాధ్యత అని తెలిపారు.గతంలో మున్సిపాలిటీలో ఉద్యోగాల విషయంలో కొంతమంది వద్ద డబ్బులు తీసుకొని ఉద్యోగాలు ఇచ్చి తర్వాత తొలగించారనే విషయం తన దృష్టికి వచ్చిందని, ఈ అంశంపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై తగిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే





స్పష్టం చేశారు. అలాగే వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో జనాభా ప్రాతిపదికన అవసరమైన పారిశుద్ధ కార్మికులను నియమించే అంశంపై చర్చలు జరుగుతున్నాయని తెలిపారు. ఓరుగల్లు నగర అభివృద్ధిపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. ఆ పనులకు సంబంధించి 250 మంది కార్మికుల పోస్టులను మంజూరు చేయాలని ఇటీవల ముఖ్యమంత్రిని కలిసి వినతిపత్రం అందజేశామని తెలిపారు.పరిశుభ్రత అత్యంత ముఖ్యమని, పారిశుద్ధ కార్మికులతో సమావేశం నిర్వహించి వర్ధన్నపేటను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చారని, అసెంబ్లీ సమావేశాలు ముగిసిన వెంటనే స్వయంగా రైతులతో సమావేశమై సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో మౌలిక వసతుల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను సమగ్రంగా అభివృద్ధి చేయడంతో పాటు ఓపెన్ జిమ్‌లు, వాకింగ్ ట్రాక్‌లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.అదేవిధంగా త్వరలోనే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు, ఆసుపత్రి నిర్మాణ పనులు ప్రారంభించబడతాయని, నిరంతరం ప్రజల కోసం కష్టపడుతూ వర్ధన్నపేటను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నానని ఎమ్మెల్యే నాగరాజు స్పష్టం చేశారుఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి, వైస్ చైర్మన్ నేతవత్ శీభారాణి- రాజేందర్, కౌన్సిలర్స్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరకుడు వెంకటయ్య, ఐనవోలు ఆలయ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, స్థానిక ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో ప్రజా పోరాటాలు

### వాస్తవం : సంగారెడ్డి

సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు అమరజీవి కామ్రేడ్ మల్లు స్వరాజ్యం పోరాట స్ఫూర్తితో ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అన్నారు. ఈరోజు 4వ వర్ధంతి సందర్భంగా సీపీఎం సంగారెడ్డి జిల్లా కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ మల్లు స్వరాజ్యం కమ్యూనిస్టు సిద్ధాంతాలు నమ్మి 16 ఏళ్ల వయసులో ఉద్యమంలోకి వచ్చారని, భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన పోరాటంలో ఆమె పాల్గొన్నారని చెప్పారు. గెరిల్లా పోరాటంలో మహిళలను చేర్చుకోవడం, వారికి శిక్షణనివ్వడంలో మల్లు స్వరాజ్యం కీలక పాత్ర పోషించారని కొనియాడారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా ప్రజా సమస్యలపై ఆమె తన వాణిని వినిపించారన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రజా ఉద్యమాల నిర్వహణలో మహిళలకు స్వరాజ్యం జీవితం ఆదర్శమన్నారు.ఇరాన్పై అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధాన్ని ఖండించి నిలుపుదల చేయించడంలో మోడీ ప్రభుత్వం విఫలమైందన్నారు. దాని ప్రతిఫలంగా ఆ భారాన్ని నేడు




ప్రజలపై నెట్టడం ఘోరమన్నారు. ఇప్పటికే నిత్యవసర సరుకుల ధరలు వపెరిగి సతమతమవుతున్న సామాన్యులపై వంట గ్యాస్ ధర పెంపు పెద్ద దెబ్బ అన్నారు. ఈ విధానాలపై ప్రజలు పోరాటాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. ఇవే ఆమెకు నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాజయ్య, మానిక్, జిల్లా కమిటీ సభ్యులు కృష్ణ, నాయకులు భూషణం, ఆంజనేయులు, రాజు, సుధాకర్ తది తరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ తీసుకొచ్చిన ఘనత మాజీ మంత్రిదే

### బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధులు సుద్దాల చంద్రయ్య, అయిలేని మల్లికార్జున్ రెడ్డి

వాస్తవం : హుస్నాబాద్

రైతులు ఆర్థికంగా ఎదగాలన్న లక్ష్యంతో 2021 వ సంవత్సరంలో నంగునూరు మండలంలోని నర్మెట లో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ని తీసుకొచ్చారని, ఆ ఘనత మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు హరీష్ రావుకే దక్కుతుందని బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధులు సుద్దాల చంద్రయ్య, అయిలేని మల్లికార్జున్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కూచనపల్లి గ్రామంలో నాయకుల సమావేశంలో మాట్లాడారు. ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 300 కోట్లతో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ కోసం శంకుస్థాపన చేయడం జరిగిందని, అందువల్లనే అప్పటి మంత్రి హరీష్ రావు పనులు వేగవంతం చేశారని గుర్తు చేశారు. ఈ



ఆయిల్ ఫామ్ కోసం రెండు సంవత్సరాలలో సిద్దిపేట ప్రాంతం లోని రైతులను ఇప్పించి 12వేల ఎకరాలలో ఆయిల్ ఫామ్ పంటను వేయించారని అన్నారు. ఆయిల్ ఫామ్ తో వందలాది మందికి ఉపాధి కలుగుతుందని, రైతులు ఎదగాలనే లక్ష్యంతోనే హరీష్ రావు చొరవ చూపారని చెప్పారు. కానీ ఇప్పుడున్న ప్రభుత్వం మా హయాంలోనే జరిగిందని గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు.

# దావత్-ఎ-ఇఫ్తార్



### పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఇఫ్తార్ విందు

వాస్తవం : శేరిలింగంపల్లి

కార్యక్రమంలో పాల్గొన్న మారబోయిన రవి యాదవ్ ..శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ డివిజన్ టెలీకామ్ నగర్ లో నిర్వహించిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శ్రీ మరబోయిన రవి యాదవ్...ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో పాటు యువతతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొని, రంజాన్ మాసపు శుభాకాంక్షలు తెలియజేశారు." గంగ జామున తాహెజిబ్ పవిత్ర రంజాన్ మాసం శాంతి, సహనం, దాతృత్వానికి ప్రతీక. ఈ పవిత్ర సమయంలో మనందరం కలిసికట్టుగా ఉండి సోదరభావాన్ని పెంపొందించుకోవాలి," అని తెలిపారు.రంజాన్ మాసం మనందరిని ఒకటిగా కలిపే పవిత్ర సమయం.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు మరియు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీ కొమిరిశెట్టి సాయిబాబా , విజయ్ రెడ్డి, అల్లావుద్దీన్ పటేల్, సయ్యద్ రహ్మత్ సయ్యద్ నసీర్, సయ్యద్ షబ్బీర్,సయ్యద్ వజీర్, మొహమ్మద్ తాహెర్, మొహమ్మద్ బురాన్, షైక్ మునావర్ పాషా, ఖాదర్ ఖాన్ , మహేష్,మాజిత్, శ్రీకాంత్ యాదవ్, శ్రీశైలం , సాయి నందన్, తదితరులు పాల్గొనడం జరిగింది.

# రాష్ట్ర బడ్జెట్‌లో సంగారెడ్డి జిల్లా సమగ్రాభివృద్ధి కోసం

# రూ॥ 10వేల కోట్లు కేటాయించాలి

**సింగూర్, మంజీరా ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలి**

**మియాపూర్ నుండి సంగారెడ్డి వరకు మెట్రో రైలుకు వేయాలి**

**నక్కవాగు, మంజీరాను కాలుష్యం నుండి శుద్ధి చేయాలి**

**సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు**

**సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌కి సిపిఎం బృందం వినతి పత్రం**

**సంగారెడ్డి:** నేడు తెలంగాణ రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టే బడ్జెట్ 20 26-27లో సంగారెడ్డి జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం రూ॥1 0వేల కోట్లు కేటాయించాలని సిపిఎం సంగారెడ్డి జిల్లా కార్య దర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వం ను కోరారు. నేడు సిపిఎ ం ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ



సంగారెడ్డి జిల్లాలో పెద్ద ఎత్తున పరిశ్రమలు ఉన్నప్పటికీ నేటికీ అభివృద్ధికి నోచుకోవడం లేదని అన్నారు రాష్ట్ర ఆదాయంలో ప్రధానమైన మాట జిల్లా నుంచి వస్తున్నప్పటికీ జిల్లాకు బడ్జెట్లో చిన్న చూపు చూస్తున్నా రని అన్నారు హైదరాబాద్ కూతవేటు దూరంలో ఉన్న విద్య, వైద్యం, రోడ్ రవాణా లో నేటికి జిల్లా వెనుకబడి ఉందన్నా రు.నేటికీ ఇంకా జిల్లా నుండి వలసలు కొనసాగుతున్నాయని అన్నారు. జిల్లాకు గుండె కావాలంటే సింగూరు ఇంజర ప్రాజె క్టులకు తక్షణమే నిధులు కేటాయించి మరమ్మతుల పనులు చేపట్టాలని కాలువలు పూర్తి చేయాలని అన్నారు జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులన్నిటికీ నిధులు కేటాయించి చెరువులు కు ంటలు అన్ని నింపాలని అన్నారు. సింగూర్ కుడికాలువ పను లు వెంటనే చేపట్టాలని, గంగత్వ నారింజ, నల్లవాగు, మల్కా పూర్ చెరువులకు నిధులు కేటాయించాలని అన్నారు. కాలుష్య బారిన బడిన నక్క వాగు మంజూర జలాలను శుద్ధి చేయడా నికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. మియాపూర్ నుంచి సంగారెడ్డి వరకు మెట్రో రైలును వేయడానికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ప్రధానంగా కార్మిక వర్గం ఉన్నప్పటికీ వారికి అవసరమైన కనీస సౌకర్యా లు లేవన్నారు.విద్యా, వైద్యంలో ప్రభుత్వం చిన్న చూపు చూ స్తుందని అన్నారు సంగారెడ్డి కేంద్రంగా 100పడకుల ఈఎస్ ఐ హాస్పిటల్ నిర్మించాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని పారి శ్రామిక వాడాలన్నింటిలో కనీస మౌలిక సదుపాయాలు లేవని వాటిని తక్షణమే కల్పించడం కోసం నిధులు కేటాయించాలని అన్నారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఉన్న తారా డిగ్రీ కాలే జీని యూనివర్సిటీగా గుర్తింపు చేయడం కోసం కృషి చేయాల ని నిధులు కేటాయించాలని అన్నారు.జిల్లాలో అర్హులైన పేద లందరికీ ఇండ్లు ఇళ్ల స్థలాల ఇవ్వాలని,రాజీవ్ గృహకల్ప పెండింగ్ ఇళ్లను పూర్తి చేయడం కోసం మిగిలి కేటాయించా లని అన్నారు. ప్రతి మున్సిపల్ పట్టణంలో పార్కులు ఇండోర్ స్టేడియం లోకి అవసరమైన నిధులు కేటాయించాలని డిమాం డ్ చేశారు. జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయ డం కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని అన్నారు ఈ కా ర్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి మల్లే శం ఎం నర్సింలు జిల్లా కమిటీ సభ్యులు వి. ప్రవీణ్ కుమా ర్,కృష్ణ నాయకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు

# వైభవంగా ఉగాది పండుగ

**కొత్త బట్టలతో చిన్నారులతో పచ్చడి, బూరులతో ఉల్లాసంగా ఉగాది పండుగ**

**ఆలయాల అర్చకులు పంచాంగ శ్రవణం**

**పాల్గొన్న ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

తెలుగు నూతన సంవత్సర ఉగాది సంబరాలు రాజన్న సిరి సిల్ల జిల్లాలో పట్టణాలతో పాటు గ్రామ గ్రామాన ఉల్లాసంగా సంతోషంగా నిర్వహించారు. శ్రీ పరాభవ నామ నూతన సం వత్సరం ఉగాది పండుగ పురస్కరించుకొని గురువారం జిల్లా లో ఇంటింటి ఇల్లంతా శుభ్రపరిచి మామిడి తోరణాలు, ఇళ్ళ ముందు ముగ్గులు పరిచి ఇల్లుపూజ కార్యక్రమం నిర్వహించా రు. షడ్రుచుల పచ్చడితో ఒకరినొకరు పంచుకొని తాగుతు శుభాకాంక్షలు తెలిపారు. కొత్త బట్టలు చిన్నారులతో జిల్లాలో



ని గ్రామ గ్రామాన ఆలయాల ముందు వద్ద ఆలయ అర్చకు ల ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం కార్యక్రమం ఇచ్చారు. ఈ ఏడాది ఆదాయం వ్యయం, రాజయోగం, అవమానం, పాడి పంటలు, వర్షాలు, తదితరా అంశాలపై పంచాంగ శ్రవణం లో ఆలయ అర్చకులు పాఠించారు. చిన్నారులకు కుడుకుల చెలుకల స్వీట్లు, బిస్కెట్ దండలు పెట్టి ఆశీస్సులు అందించా రు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఉగా ది పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ ప్రధాన అర్చకులు పంచాంగ శ్రవణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఆలయ ముఖ్య కార్యాచరణ అధికారి ఎల్ రమాదేవి, వేముల వాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, రాజకీయపక్ష నాయకులు, ప్ర ముఖులు పాల్గొన్నారు.సిరిసిల్ల పట్టణంలోని ప్రముఖ ఆల యాలల్లో ఉగాది తెలుగు నూతన సంవత్సరపు ఆలయ అర్చ కుల ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జిందం కళ- చక్రపాణి, కౌన్సిలర్లు, రాజకీయపక్ష నాయకులు, గ్రామ ప్ర ముఖులు పాల్గొన్నారు.సిరిసిల్లలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యా లయంలో పార్టీ జిల్లా అధ్యక్షులు సంగీత శ్రీనివాస్ ఆధ్వర్యం లో ఉగాది పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు.జి ల్లాలోని గ్రామ గ్రామాన గ్రామపంచాయతీ పాలకవర్గం ఆ ధ్వర్యంలో ఆలయాల్లో ఆలయ అర్చకులు ఉగాది తెలుగు నూ తన సంవత్సరపు పండుగ సందర్భంగా పంచాంగ శ్రవణ నిర్వహించారు. తెలుగు నూతన సంవత్సర ఉగాది శ్రీ పరాభ వ నామ సంవత్సర పండగ ఆనందోత్సహాలతో నిర్వహించా రు. ఒకరినొకరు ఉగాది శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# ముస్లిం సోదరులకు పవిత్ర మాసం 'రంజాన్'

**రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద**

**వాస్తవం : జైపూర్**

ముస్లిం సోదరులకు పవిత్ర మాసమైన రంజాన్ పండుగను పురస్కరించుకొని ప్రభుత్వం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విం దుతో పాటు తోఫా అందిస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్ష ణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానం ద అన్నారు. గురువారం జిల్లాలోని జైపూర్ మండలం ఇం దారం గ్రామంలోని మసీదులో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు, తోఫా పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మండల పంచా యతీ అధికారి శ్రీపతి బాబు రావు లతో కలిసి హాజరయ్యా రు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రంజాన్




మాసాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందుతో పాటు తోఫా అందిస్తుందని తెలిపారు. జై పూర్ మండలానికి 350 మంజూరు చేయగా ఇందారం గ్రా మానికి 250 కేటాయించడం జరిగిందని తెలిపారు. ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన- ప్ర గతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా ప్ర జా ప్రతినిధులు, అధికారుల సమన్వయంతో చర్యలు తీసు కుంటున్నామని తెలిపారు. గ్రామపంచాయతీలు, మున్సిపాలి టీలలో పారిశుధ్యం, త్రాగునీరు, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ పైళ్ళ క్లియరెన్స్, ఇతర కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, ఇందులో భాగంగా ప్రజాప్రతినిధులకు కా ర్యక్రమం అమలుపై శిక్షణ అందించడం జరుగుతుందని తెలి పారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే విధంగా రా ష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంట ర్లు ఏర్పాటు చేసి పలు రకాల వృత్తి విద్యలో శిక్షణ అందించి ఉద్యోగ, వ్యాపార అవకాశాలు కల్పించేందుకు కృషి చేయ డం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఈద్ కా తోఫా కార్యక్రమంలో భాగంగా ముస్లిం సోదరులకు కానుకలు అందజేసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. మసీదు సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ షెడ్ ను ప్రారంభించా రు.అనంతరం క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని ఎ జోన్ లో గల బిలాల్ మసీదులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ముస్లిం మత పెద్దలు, పాల్గొన్నారు.